# కొస విరుపు

గుమ్మటి రవీంద్రనాథ్,
అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్
కంపెనీ లిమిటెడ్,
తిరుపతి.

ఏకాగ్రంగా పనిలో మునిగిన కార్తీక్ ఫైలు మీద సంతకం చేస్తుండగా ఫోన్ మోగింది. సంతకం పూర్తి చేసి, రిసీవర్ అందుకుని 'హలో' అన్నాడు కార్తీక్. అతను ఆ ఆఫీసులో నాలుగు నెలల క్రితమే పోస్ట్ చేయబడ్డ డైరెక్ట్ రిక్రూట్ ఆఫీసర్. ఇరవై ఆరేళ్ళ వయసు.

'కార్తీక్‌గారున్నారా?'' ఫోన్లో అటు వైపు నుంచి ఓ స్త్రీ కంఠం. చాలా తీయటి గొంతు! అలా ఓ అడ గొంతు ఫోన్లో తన గురించి అడగడం అసాధారణంగా అన్పించి, కొంచెం ఆశ్చర్యంగా 'స్పీకింగ్' అన్నాడు. ఒక్క క్షణం నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దం తర్వాత వినపడ్డ మాట అతన్ని షాక్ అయ్యేట్టు చేసింది.

''అయ్ ... ల ... వ్ ... యు'' ఏదో అద్భుతమైన సంగీత వాయిద్యం నుంచి వెలువడ్డ ఓ అపురూపమైన శబ్దం - మ్యూజికల్‌గా, తీయగా పలికినట్టనిపించింది. అతను షాక్ నుంచి తేరుకోక ముందే ఫోన్ పెట్టేసిన చప్పుడు!

*　　*　　*

మరునాటి రోజు ఆఫీస్‌లో లంచ్ బ్రేక్ కి ముందు మళ్ళీ ఆ స్వరం .. ఫోన్లో ...! ''ఎవరో పదహారేళ్ళ ఎడ్లోలెసెంట్ అమ్మాయి, 'వెన్నెల్లో ఆడపిల్ల' నవల చదివి అర్జెంట్‌గా ఇన్‌స్పైర్ అయిపోయి, ఇలా పిచ్చిగా ఫోన్లు చేయడం అనే కార్యక్రమం మొదలుపెట్టిందని అనుకుంటూ మిమ్మల్ని మీరు ఆ నవలలో రేవంత్‌లా ఊహించేసుకోకండి. అలాంటి థ్రిల్సేమీ వుండవ్. నా పేరు రశ్మి. యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ నుంచి ఫోన్ చేస్తున్నానిప్పుడు. రేపు సాయంత్రం ఫోర్‌తర్టీకి యూనివర్సిటీ ఆడిటోరియం మెట్ల దగ్గర వేచి వుంటాను - మీ కోసం.''

ఆమె చెబుతున్న మాటలలోని విషయానికంటే, ఆ స్వరంలోని మాధుర్యానికీ, అదోలాంటి విచిత్రమైన లయకీ ఎక్కువ అబ్బురపడ్డట్టుగా వింటున్నాడు కార్తీక్. ఆ కంఠంలో ఏదో ప్రత్యేకత వుంది. చాలా అరుదైన, అందమైన ప్రత్యేకత అది!!

''అయ్ రిపీట్ - నేను ... మిమ్మల్ని...ప్రే...మి...స్తు...న్నా...ను..'' మళ్ళీ అలాగే - స్టైలిష్‌గా కొంచెం టీజింగ్‌గా, - పదానికీ పదానికీ గేప్ ఇస్తూ - మ్యూజికల్‌గా, రొమాంటిక్‌గా చెప్పి ఫోన్ డిస్‌కనెక్ట్ చేసింది!

*　　*　　*

ఆమె స్వరాన్ని బట్టి ఆమె ఎంత అందంగా వుంటుందని ఊహించుకున్నాడో, ఆమెను చూశాక తను ఆమె గురించి అంత తక్కువగా ఊహించుకున్నందుకు కార్తీక్ సిగ్గుపడవలసి వచ్చింది. తన ఊహల్ని దాటి, ఎన్నోరెట్లు అందంగా వుండడం - అతనూహించనిది. మూర్తీభవించిన సౌందర్యం రశ్మి! ముఖ్యంగా ఆమె ఒంటి ఛాయ!



అతనంతకు ముందెన్నడూ చూడలేదు. అలాంటి కాంప్లెక్షన్. పాల మీగడలో కాశ్మీర్ కుంకుమ పువ్వూ, పసుపూ అందమైన నిష్పత్తిలో కలగలిపితే వచ్చే కాంతి అది! అంత చక్కటి ఒంటి రంగు చాలా అపురూపం, చాలా అరుదు! పెంకు తీసేసిన ఉడకబెట్టిన కోడిగుడ్డు లాంటి నున్నదనం ఆమె ఒంటి రంగులోని కాంతిని ద్విగుణీకృతం చేసింది. ఆమె అందంలోని తాజాదనం, లేతదనం, అణువణువునా తొణికిసలాడే యవ్వన వైభవం అతనికి అపురూపంగా తోచింది. అంత అద్భుతమైన అందం వున్న ఆమెను చూస్తే, ఏదో అందమైన కవిత చదూతున్నట్లో, మధురమైన సంగీతం వింటున్నట్లో, మనసు ఏదో అలౌకికమైన రసానుభూతికి లోనైనట్లనిపిస్తుంది. అదీ ఆమె సౌందర్యంలోని అసలైన సౌందర్యం!!

రశ్మి చెప్పింది తలచుకుంటుంటే అతనికి చాలా ఆశ్చర్యంగా, నమ్మ లేనట్టుగా, కలలా వుంది. తను గది అద్దెకు తీసుకుని వుంటున్న వీథిలోనే వాళ్ళ ఇల్లట. తను ఆఫీస్ కెదుతున్నప్పుడు రోజూ తనను వాళ్ళ ఇంటి కిటికీ లోంచి చూసేదట. మొదట్లో ఆ ''చూడడం'' అనేది చాలా యథా లాపంగా మొదలై, క్రమంగా అది గమనించడంగా, ఆ తర్వాత అలవాటుగా, తర్వాత కుతూహలం రేగి, ఆకర్షణ మూగి, దశలు మారి ఇప్పుడిలా ''ప్రేమ''గా ఎదిగింది. ఆ సాయంత్రం తన గురించి తాను ఎన్నో విషయాలు మాట్లాడింది రశ్మి.

'ప్రతి కథా ఏదో ఒక పాయింటాఫ్ క్రైసిస్‌లో, ఏదో ఒక సంఘటనతో ఆరంభమౌతుంది. మన కథకి ప్రొలోగ్ నిన్నటి నా ఫోన్‌కాల్. మరి ముగింపు ఎలా వుంటుందో. అది నా చేతుల్లో లేదు' అంది చివరిగా — బాల్ ఈజ్ ఇన్ యువర్ కోర్ట్ అన్న భావాన్ని స్ఫురింపచేస్తూ!

రశ్మి మాట్లాడిందాన్ని బట్టి, ఆమె తన పట్ల ప్రేమలో చాలా గాఢంగా మునిగిందని స్పష్టంగా అర్థమైంది కార్తీక్‌కి. ఇలా ఒక అబ్బాయిని ప్రతిరోజూ కొంచెం సేపు తదేకంగా గమనించడం అనేది కూడా ప్రేమవరకూ రూపాంతరం చెందడమనేది అతనికి కొంచెం తమాషాగా అన్పించినా, ఆమె మాటల్లోని పరవశత్వం, దృఢత్వం, నిజాయితీ, ఉద్వేగం ... ఇవన్నీ అతన్ని బాగా కదిలించాయి. ఇది అతని జీవితంలో ఎప్పుడూ ఊహించని పరిస్థితి. కార్తీక్‌కి ఆ రాత్రి

## సమ్మెట రవీంద్రనాథ్

మనసులోని కొన్ని అనుభూతులు ఏ సిద్ధాంతాలకి లొంగవు.



నిద్ర దూరమైంది. రశ్మిలాంటి అద్భుతమైన అమ్మాయి తనని ప్రేమిస్తున్నానని చెప్పడం వల్ల వచ్చిన థ్రిల్‌తోటి మాత్రం కాదు!!

* * *

"ఈ రోజు సెకన్డ్‌షో క్లాక్ షోకి 'ఖయామత్ సే ఖయామత్ తక్' సినిమాకి వెళ్ళాలనుకుంటున్నాను" ఫోన్ ఎత్తగానే రశ్మిగొంతు.

"ఊఁ " అన్నాడు కార్తీక్, చూస్తున్న ఫైల్ నుంచి తల తిప్పకుండానే.

"మీరూ రాకూడదూ నాతో" రశ్మి లాంటి అమ్మాయి అలా ఆహ్వానిస్తే ఋషులైనా ఎగిరి గంతేసి వెళ్ళిపోతారు. అసలు రశ్మి ప్రక్కన నిలబడడమే ఏ మగాడికైనా గర్వం, గొప్ప వరం. చూసే మగాళ్ళ కది అసూయ. అంత చూపు తిప్పనివ్వని సౌందర్యం ఆమెది. కార్తీక్ మాత్రం "ఆఫీస్‌లో పని ఎక్కువగా వుందీ రోజు. లేటవుతుంది. మీరు వెళ్ళండి. నాకు వీలవదు" అన్నాడు కొంచెం నిరాసక్తంగా. అన్నాడేకానీ, కాసేపటికి 'సరే' అనక తప్పలేదు - ఆమె మరీ పట్టుబట్టి బ్రతిమాలడంతో.

* * *

ఆ సినిమా రిలీజై చాలా రోజులవడంతో జనం ఎక్కువగా లేరు-బాల్కనీలో. ఇంటర్‌వెల్ వరకూ ... మౌనంగా చూశారు వాళ్ళిద్దరూ. రశ్మి-అతనితో కలిసి సినిమా చూడడం అనే థ్రిల్‌ని ఎంజాయ్ చేస్తోంది. కార్తీక్ మనసులో మాత్రం ఏదో ఘర్షణ! అతనికి సినిమా మీద లేదు ధ్యాస. 'తను తప్పు చేస్తున్నా డేమో' అన్న భావంతో సతమతమవు తున్నాడతను. తెర మీద స్లైడ్స్ వేస్తుంటే - అతని చెవి దగ్గరగా వచ్చి మెల్లగా చెప్పింది రశ్మి —

"ప్రేమకి 'యూనివర్సల్ డెఫినిషన్' ఏమిటో నాకు తెలీదు కానీ - నాకు తెలిసిన నిర్వచనం ఏమిటో చెప్పనా — మెడలో మీ చేతుల్తో కట్టిన తాళి, బ్రతుకంతా మీ సహచర్యం, మీ చిల్డ్రన్‌కి తల్లినవ్వడం, మీ కంటే ముందు చనిపోగలగడం. అంతే!!"

చీకట్లో కూడా ఆమె కళ్ళలో కదలాడే ఆరాధనని స్పష్టంగా చూశాడు కార్తీక్. పెద్ద పెద్ద మాటల్లేకుండా ప్రేమకి సింపుల్‌గా తన పరిధిలో ఎంత చక్కటి నిర్వచనం చెప్పింది?!

* * *

ఆఫీస్ పని మీద కూడా ఏకాగ్రత చూపించలేనంతగా కలవరపడుతున్నాడు కార్తీక్. రశ్మికి నిజం చెప్పెయ్యాలి. ప్రేమకి తనను ఎన్నుకోవడంలో ఆమె పొరబడిందని చెప్పి, అమాయకంగా తన మీద ఆమె పెంచుకుంటున్న ఆశలను మొగ్గ దశలోనే చిదిమెయ్యాలి. నిజాన్ని దాచి, ఆమె ప్రేమ పెరగడానికి, బలపడడానికి తను మౌనంగా ప్రోత్సహించినా నిశ్చయంగా అది వంచన, అవకాశవాదం అవుతుంది. రశ్మికి నిజం చెప్పేయాలి - ఈ రోజే!!

కార్తీక్ చెయ్యి ఫోన్‌ను అందుకుంది.

ఆ సాయంత్రమే ఆమెను కలిశాడతను.

"మీకు తెలీని, నాకు సంబంధించిన నిజం ఒకటి మీకు చెప్పాలనే మిమ్మల్నిక్కడ కలుసుకోమన్నాను. నాకు ... నాకు లాస్టియర్ పెళ్ళయింది." కార్తీక్‌కి తెలుసు - ఆ మాట ఆమెనొక పిడుగులా తాకుతుందని. ఆ క్షణం, ఆమె అమాయకమైన కళ్ళల్లోని భావాల్ని చూడాలన్నా కూడా అతనికెందుకో గిల్టీగా అనిపించింది. తనవైపు నుంచి ఏ తప్పు, పొరపాటు లేకున్నా ఓ ఆడపిల్ల తన కారణంగా దారుణమైన నిరాశకి గురవుతుందన్న విషయం అతని హృదయాన్ని వణికించింది. ఆమె కళ్ళల్లోని 'జాలి'ని తను చూడలేనట్టుగా - తల వంచుకునే చెప్పసాగేడు. "నా భార్య పేరు ప్రత్యూష. ఎం.బి.ఎ.లో ఆమె నా క్లాస్‌మేట్. మేము ఒకర్నొకరం ఇష్టపడ్డాం. మా కన్నా వాళ్ళది 'పెద్ద కులం' అన్న కారణంగా ఆమె పేరెంట్స్ మా పెళ్ళికి ఒప్పుకోలేదు. ఆమె నా కోసం వాళ్ళందర్నీ వదులుకుని వచ్చేసింది. ఆమె ఫ్రెండ్స్, నా ఫ్రెండ్స్ కలిసి గుళ్ళో జరిపించారు మా పెళ్ళి. ఇప్పుడామె ఏలూరులో బ్యాంక్ ఆఫీసర్‌గా చేస్తుంది. ఇంకో నెల, రెండు నెలల్లో నేనూ ఏలూరుకి ట్రాన్స్‌ఫరై వెళ్ళిపోతాను. రశ్మిగారూ - మీ ప్రేమకి నన్ను ఎన్నుకోవడం కాకతాళీయంగానో, మరో లానో - ఏదైనా కానివ్వండి. నన్ను ఎన్ను కోవడంలో మీకు తెలీకుండా పొరబడ్డారు. అయామ్ నాట్ ది రైట్ పెర్సన్. మీ మనసుకిది చాలా పెద్ద దెబ్బ అని నాకు తెలుసు. అయినా ... చెప్పాలి. అలా చెప్పకపోతే అటు నా భార్యని, ఇటు మిమ్మల్నీ ... ఇద్దర్నీ మోసం చేసినట్టవుతుంది. మీలోని ప్రేమ అనే వీక్ పాయింట్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేసి, మీతో 'అన్నీ' అయి పోయాక 'సారీ ... మీతో ముందే చెప్పాలనుకున్నాను. కానీ ... ఎందుకో చెప్పలేకపోయాను' అనే నటనా, హిపోక్రసీ అంటే నాకసహ్యం. అందుకే, ముందే చెప్తున్నాను. మీరు దీన్ని తేలికగా తీసుకుని మామూలుగా అయిపొండి" తల వంచుకుని చెప్పేస్తున్న కార్తీక్‌కి - అప్పుడు విన్పించాయి రశ్మి కొట్టే చప్పట్లు. ఆమె పెద్దగా నవ్వుతుందెం దుకో!! ఆ నవ్వులోని 'మిస్చివస్‌నెస్' చూసినప్పుడు కలిగింది అతని మనసులో ఏదో అనుమానం!!

"మీరు మారీడ్ అని నాకు తెలీదనుకున్నారా" ఇంకా అలా గట్టిగా నవ్వుతూనే అంది. ఏదో బలమైన కెరటం ఛెళ్ళున కొట్టినట్టుగా ఫీలయ్యాడు. ఆమె చెప్తోంది —

"మీకు పెళ్ళయిందని నాకు ముందే తెలుసు. తెలిసీ ప్రేమా ... ప్రేమా అంటూ ఇంత హంగామా చేసిందేవిటా అని ఆశ్చర్యపడిపోకండి. యు -వో -

ప్రాక్టికల్ జోక్స్ నాకు సరదా! పాపం మీరేమో, ఇదంతా నిజమేననుకుని ఇద్దరు హీరోయిన్లున్న ట్రయాంగిల్ ప్రేమ కథ హీరోలా ఫీలైపోతూ ... నవ్వు ఆమె మాటలకి అడ్డుపడింది. "కానీ, ఒక్కటి మాత్రం నిజం. నేను మీ సిన్సియారిటీని నిజంగా అప్రీషియేట్ చేస్తున్నాను. పొరబాటున ఏ ఆడపిల్లైనా, అందులోనూ అందమైన అమ్మాయి ప్రేమిస్తున్నానని తనకు తానుగా వస్తే, ఆ అవకాశాన్ని ఏదో విధంగా సెక్స్ వరకూ తీసుకెళ్ళికానీ వదిలిపెట్టని మగాళ్ళున్న ఈ లోకంలో ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ 'కక్కుర్తిపడిపోయి' అది తమ నైతిక విలువల లేమికి గుర్తుగా కాక తమ మగతనానికి, శృంగార పురుషత్వానికి గుర్తుగా ఫీలైపోయే మగమహారాజుల ప్రపంచంలో - మీరు ఇంత నిజాయితీగా భార్యకు ద్రోహం చేయకూడదనే ఉద్దేశంతో నిజాన్ని నాకు చెప్పడం, ఆ ఫెయిత్‌ఫుల్‌నెస్ ... నిజంగా అరుదు"

ఆమె చెబుతున్నది వింటుంటే షాకింగ్‌గా వుందతనికి. ఆమె తనని ప్రేమించానని చెప్పడం, తనతో జీవితం పంచుకోవాలనుకోవడం, ఆశలల్లుకోవడం ఎట్‌సెట్‌రా అంతా ఓ ప్రాక్టికల్ జోక్!! ఆమె జోక్‌కి తానొక టార్గెట్‌గా ఉపయోగించబడ్డాడంతే. తనే ఫూల్‌గా ఏదేదో ఊహించేసుకుని, అనవసరంగా కంగారు పడిపోయి — తన మీద ప్రేమలో ఆమె పూర్తిగా మునిగిపోయి, పాయింటాఫ్ నో రిటన్'కి చేరుకోకముందే, తను పెళ్ళయినవాడినన్న నిజాన్ని చెప్పేద్దామని ఏదేదో ఆవేశపడిపోయాడు! ఏమైనా, ఆమె తన మీద పెంచుకుంటుందనుకున్న ప్రేమ ఉత్తుత్తిదని, సరదాకి అలా చేసింది అనే నిజం అతనిలో అన్ని రోజులుగా పెరుగుతున్న అస్పష్టమైన భయాల్ని పోగొట్టగలిగింది. అప్పటి వరకూ వున్న బరువు పోయి మనసు తేలికైంది.

కానీ ... కానీ ...

అతని మనసు మారుమూల ఎక్కడో ఏదో విరిగిన చప్పుడు! తనకే అస్పష్టమైన అనీజీ ఫీలింగ్! రశ్మిలాంటి అద్భుతమైన సౌందర్యరాశిచేత ప్రేమించబడడం అనే నిజం ఇచ్చిన "ఈగో-గ్రాటిఫికేషన్'ని తనకు తెలీకుండానే సబ్‌కాన్షస్‌గా ఎంజాయ్ చేశాడేమో, ఇప్పుడదంతా ఓ జోక్ అని తెలియగానే ఆ విరుపుతో తన అహం చిన్నబుచ్చుకోవడం వల్లనేమో - ఆ అనీజీఫీలింగ్!! అతనికే అది స్పష్టంగా తెలీడం లేదు. కానీ, ఆ స్థితి ఎంతోసేపు లేదు. క్షణమే!

పెద్ద చిక్కు సమస్య కాబోతోందేమోనని భయపడ్డ విషయం చాలా సులభంగా దానికదే మంచు విడినట్టుగా విడిపోవడంతో రిలీఫ్‌గా ఫీలై రశ్మి నవ్వుతో శృతి కలిపాడు. అతడొక్క క్షణం నిశితంగా గమనించి వుంటే ఆమె పైకి నవ్వుతూనే వున్నా, ఆ కళ్ళల్లోంచి రాలడానికి సిద్ధంగా వున్న రెండు కన్నీటి చుక్కలు - అతడికి కనిపించేవే!! అతడలా చూసి వున్నా, తనకు పెళ్ళయిందన్న నిజం ఆమెకెలా తెలిసిందని సూటిగా ఆమెను ప్రశ్నించి వున్నా - ఈ కథకి ముగింపు మరోలా వుండివుండేదేమో - బహుశ!!

* * *



## కంగారు ... కనకంగారు

"తాతయ్యా! విదేశాల్లో 'మదర్స్ డే', 'ఫాదర్స్ డే' అనే పండగలున్నాయి. 'సన్స్ డే' ఎందుకు లేదు?"

"'సన్ డే'లు అన్నీ వాళ్ళ పండగ రోజులే కదా!"

"భలే, భలే! మరో ప్రశ్న- దారాసింగ్ పరగడుపునే ఎన్ని గుడ్లు తినగలడు?"

"ఒకటే నాయనా. ఒకటి తిన్నాక పరగడుపు కాదు కదా!"

"శభాష్ తాతయ్యా! చివరిగా చిన్నది, ఒంటికాలి మీద నిలబడి నలుగురికీ నీడనిచ్చేది ఏది?"

"చెట్టురా బంగారూ?"

మెజీషియన్ బి.వి.పట్టాభిరామ్

డియర్ కార్తీక్,

ఏదో ఒక కారణంగా ప్రేమలో ఓడిపోవడం అనేది లోకంలో కొత్త కాకపోయినా, ఆ ఓటమి అనేది స్వానుభవంలోకి వస్తే ఇంత దారుణంగా, భరించలేనిదిగా వుంటుందని ఎన్నడూ ఊహించలేదు నేను. ఆశ్చర్యపోతున్నారా నేనిలా వ్రాయడం చూసి. నిన్న నేను ప్రాక్టికల్ జోక్ అని చెప్పిందంతా - నిజం అని నమ్మేశారా కార్తీక్? అలా నేను చెప్తున్నప్పుడు నా మనసులో ఎంతటి ఘర్షణ వుందో మీరూహించగలరా అసలు? మీ జీవితానికి నా వెర్రి ప్రేమ ఒక సమస్యగా పరిణమించకూడదని, మధురంగా సాగిపోయే మీ దాంపత్యంలో నేనొక 'ఇంటరప్షన్' కాకూడదనీ — నా మీకు ముందే పెళ్ళయిపోయిందన్న నిజాన్ని విని తట్టుకోలేకపోయాను. అంత పెద్ద షాక్ జీవితంలో ఎప్పుడూ ఎదుర్కోలేదు నేను. ఇది పూర్తిగా నాకే సంబంధించిన, నేనే సృష్టించుకున్న ఓటమి! అలా డిఫీటెడ్‌గా, బేలగా, విషాదంగా మీ ముందు బయటపడిపోవడాన్ని మనసెందుకో అంగీకరించలేకపోయింది. నా ప్రేమని ప్రాక్టికల్ జోక్ ముసుగులో అణచిపెట్టేయడం వెనుక వున్నది ఈ ఈగో కాంప్లెక్సే!

ఏదేమైనా ఈ దారుణమైన ఓటమిని దిగమింగుకుని బ్రతకగల తేలికతనం నాకు లేదు.

మీకు తెలీదు కార్తీక్‌గారూ — మీతో జీవితాన్ని కలిసి పంచుకున్నట్టుగా ఎంతెంత ఊహించుకున్నానో, ఎన్నెన్ని ప్రేమని ఒక జోక్‌గా మీ ముందు తేల్చిపారేసి, మీలోని ఆందోళనల్ని, టెన్షన్‌ని ప్రారంభంలోనే పోగొట్టాలన్న ఉద్దేశంతో ఎంతో అపురూపంగా అల్లుకున్న నా ప్రేమని నేనే కించపరచుకుంటూ, ఒక ప్రాక్టికల్ జోక్‌గా నీచపరచి చెప్తున్నప్పుడు నే ననుభవించిన క్షోభ, అలా చెప్పడం ద్వారా మీ ఈగోని హ్యూమిలియేట్ చేస్తున్నానేమోననే బాధ, ఈ అమ్మాయికి ప్రేమ ఒక ప్లేఫుల్ యాక్ట్ అని నా గురించి తేలిక అభిప్రాయానికొస్తారేమోననే దుఃఖం ... గాడ్ ... అప్పటి నా స్థితి ఎవ్వరికీ రాకూడదు.

మొదటి నుంచి ఓటమిని భరించలేకపోవడం నా బలహీనత. అందుకే ... కలలు కన్నానో, ఆ ఊహలు ఎంత ఎక్స్‌ట్రీమిటీకి చేరాయంటే — నేను మీ బిడ్డకు తల్లినై, ఆ బిడ్డ మాటలు నేర్చే వయసులో, 'డాడీ' అనే అక్షరాల్ని పలకడం వాడికి నేర్పించి, సాయంత్రం మీరు ఆఫీస్ నుంచి ఇంటికి రాగానే వాడితో ఆ "రెండక్షరాల్నీ" పలికిస్తూ అది వింటున్నపుడు మీ కళ్ళల్లో చిందే సంతోషాన్ని చూడాలనుకునేంత!!

హృదయం ఫ్రేమ్‌లో అపురూపంగా నిలిచిపోయిన సజీవ చిత్రం మీరు!! మిమ్మల్ని మరెవ్వరితోనూ 'రిప్లేస్' చేయలేను; లేదా, అసలిదంతా 'ఈజీ'గా తీసేసుకుని, నిజంగానే ఓ ప్రాక్టికల్ జోక్ అనుకుని అంతా మర్చిపోయి, నా జీవితంలో మీరసలు తారసపడనే లేదనుకుని, లైఫ్‌ని ఫ్రెష్‌గా ప్రారంభించగలిగే నేర్పు, ఆత్మవంచనా నాకు లేవు. మనసులోని కొన్ని అనుభూతులకు రీజనింగ్, ప్రాక్టికాలిటీ, రియలిస్టిక్ అప్రోచ్ లాంటివి అన్వయించలేం!! ఇదంతా నా బలహీనతగా భావించడం లేదు నేను. అది నా ప్రేమలోని స్ట్రెంగ్త్!

బ్రతుకంతా మీ కౌగిట్లో తలదాచుకోవాలని ఆశపడి ఓడిపోయిన నన్నిప్పుడు మృత్యువు చేరదీస్తోంది. అందుకే వెళ్ళిపోతున్నాను - దాని చేతుల్లోకి!! సరైన ముగింపు తెలీని నా కథను అర్థంతరంగా విరిచి నేనే ఇస్తున్న సమాప్తమిది. ప్రేమించిన వ్యక్తి పెదాల స్పర్శైనా దక్కించుకోకుండానే ముగిసిపోతున్న ఈ జీవితం మీద జాలిగా వుంది నాకే!

ఆల్ ది బెస్ట్ ... నేస్తం!

శలవ్

రశ్మి

రాయడం ముగించి రేపర్ తెరిచి ఆ రోజే కొన్న కొత్త బ్లేడు చేతిలోకి తీసుకుంది. ఎడమ అరచేయి క్రిందగా, రిస్ట్ దగ్గర వుండే ఒక మేజర్ బ్లడ్ వెసెల్ సర్రున తెగిపోయింది.

అంతే...!!

వెలుగుతున్న కొవ్వొత్తి కాంతిలో తను వ్రాసిన ఉత్తరం పూర్తిగా చదివింది. మరి ఏ ఆలోచన ఆమె మనసు పొరల్లో కదిలిందో ఏమో, ఆ ఉత్తరాన్ని కొవ్వొత్తికి అంటించింది. భగ్గున మంట. క్షణంలో నల్లని మసి!

తెగిన రక్తనాళంలోంచి రక్తం ధారగా కారుతూనే వుంది ఇంకా!! ప్రాణం, శరీరాన్ని విడిచి గాలిలో కలిసిపోయే వరకూ అలా కారుతూనే వుంటుందని ఆమెకు తెలుసు!!!

*